# ఆణిముత్యాలు - శంకర గురు చరిత్ర

Acknowledgement: **RAJESHWARI.M**

💎💎💎💎💎💎💎💎💎💎 💎💎💎💎💎💎💎💎💎💎

◈ద్వైత, విశిష్టాద్వైత, అద్వైతములు మూడు భిన్న సిద్ధాంతాలు కావు, ఆధ్యాత్మిక సాధనలో మూడు మజిలీలు.

◈గురువుల దగ్గర, దేముడు దగ్గర అద్వైతం పనికిరాదు.

◈బుద్ధికి పనిపెడితే జ్ఞానం, నమ్మకాన్ని ఆచరిస్తే ఉపాసన.

◈సత్కర్మల వలన చిత్తశుద్ధి, ఈశ్వర ఉపాసన వలన భగవదనుగ్రహం లభిస్తుంది.

◈వేదవాక్యం( ఋషి వాక్యం, ఆర్ష వాక్యం) ప్రమాణం, వేదం సత్యం అని చెప్పడానికి మరో ప్రమాణం అక్కరలేదు. విశ్వసించి తీరాలి.

◈తత్వ మసి : గురు వాక్యం ,
అహం బ్రహ్మోస్మి : అనుభవ వాక్యం.

◈సర్వము ఈశ్వరమయం అన్నవాడే సర్వజ్ఞుడు.

◈వ్యవహారంలో ద్వైతం ఉంటుంది, పరమార్థములో అద్వైతం ఒక్కటే.

◈ మనోలయమే మోక్షం◈

◈ తపోశక్తి కేంద్రాలే మన క్షేత్రాలు. శృంగేరి ఋష్యశృంగుని తపోభూమి.

◈సమన్వయము, సామరస్యము తపస్సు వలన వస్తాయి. తపోభూములు దివ్యమైనవి. తపోభూములలో వైరం,(సహజ వైరం కూడా) ఉండదు.

◈ఆత్మవిద్య నిరంతరం వినాలి. పొందవలసింది పొందేవరకు, వినాల్సింది వినాలి. మొదటిసారి శ్రవణం, రెండవసారి వింటే మననం.

◈ఆత్మవిద్య విశ్వాన్ని బ్రహ్మస్వరూపంగా చూపిస్తుంది. నీ స్వస్వరూపాన్ని చూపిస్తుంది.

◈మనుష్య జన్మ, మోక్షం కావాలి అనే కోరిక, మహాపురుషుల ఆశ్రయం అనే ఈ మూడు లభించడం దుర్లభం, కేవలం దైవానుగ్రహం వలన మాత్రమే ఇవి ప్రాప్తిస్తాయి.

◈చేయిఎత్తడం పురుష ప్రయత్నం, చేయూత నివ్వడం ఈశ్వరానుగ్రహం.

◈యోగ వైదిక విద్య.

యోగ నూటికి నూరు పాళ్లు వైదిక సంస్కృతికి చెందింది. Universal knowledge , ఇచ్చింది భారతదేశం.

◈హిందూధర్మ సమగ్ర స్వరూపము

"శంకరుల చరిత్ర"

◈ శంకరుల గ్రంథ రచనలు:

శంకరులు దాదాపు 400 గ్రంధాలను రచించినట్లు తెలుస్తూ వుంది. వాటిలో 200 గ్రంధాల పట్టిక మనకు లభ్యమౌతుంది.

1 . భాష్యగ్రంధాలు : 24

2 . ప్రకరణ గ్రంధాలు : 85

3 . స్తోత్ర గ్రంధాలు : 91

ప్రస్థానత్రయ భాష్యాది పండితైక వేద్యలైన బృహత్ గ్రంధాల నుండి సామాన్యులకు ఉపకరించే ఏకశ్లోకి వరకు అనంత వైవిద్యం ఆయన గ్రంధాలలో కనిపిస్తుంది.